www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 258 | సోమవారం | 30, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి ॥

## అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తా

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అంతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే**





గట్టుప్పల,జూన్ 29 (వార్తా వేదిక సూర్య): గట్టుప్పల మండలం లోని అంతంపేట గ్రామంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇల్లిల్లు తిరిగి ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.

మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇండ్లు రాని నిరుపేదలకు ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యుత్ తీగలు పలు గృహాల మీదుగా వెళ్తున్న 11 కెవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈ ని ఆదేశించారు. అంతంపేట దేవులతండా రాజ్యతండా కు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. అంతంపేట నుండి నమాపురం వెళ్ళే రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజకీయాలకు పార్టీలకు తావు లేదన్నారు. ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వెళ్లే సర్పంచ్ లు ఎంపీటీసి లుగా పోటీ చేయాలని ప్రజలు అటువంటి వాళ్ళని గెలుపించుకోవలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాధం, మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి ,విరమల్లా శ్రీషేలం, కంచుకట్ల సంపత్, మెతరి యాదయ్య, రావుల రమేష్, శాంకర్ గౌడ్ దోర్నాల అంజయ్య ,చేరుపల్లి ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారే

### పదేళ్ల అవినీతిపై చర్యలేవి?

- గత ప్రభుత్వ పెద్దలపై రేవంత్ సర్కార్ వెనకడుగు
- వచ్చే ఏడాది మార్చిలోగా మావోయిస్టులను ఏరిపారేస్తాం
- చేతుల్లో ఆయుధాలు ఉన్నవాళ్లతో చర్చలు ఎలా జరుపుతాం?
- కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలంగాణ ఎటిఎంలా మారింది
- పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోడీ సాకారం చేశారు
- మూడు, నాలుగేళ్లలో నిజామాబాద్ పసుపు ప్రపంచవ్యాప్తం కాబోతోంది
- కిసాన్ సమ్మేళనం సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం
- కంఠేశ్వర్ కూడలిలో డిఎస్ విగ్రహావిష్కరణ

నిజామాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య): రాబోయే రోజుల్లో పసుపునకు ఇందూరు కేంద్రంగా మారుతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పా టు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆదివా రం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ప సుపు బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప సుపు ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏ ర్పాటు చేసిన జరిగే రైతు సభలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతు ల 40 ఏళ్ల కలను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ మాట నెలబెట్టుకున్నారని గుర్తు చేశారు. మోడీ మాట ఇచ్చారంటే నిలబెట్టుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పసుపు బోర్డు కోసం బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్‌తో ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

ఇందూరు కేంద్రంగా పసుపు బోర్డు మంజూరు చేయడమే కాకుండా నిజామాబాద్‌కు చెందిన బిడ్డ అయిన పల్లె గంగారెడ్డికి ఛైర్మన్ పదవి అప్పగించామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం బోర్డు ఏర్పా టు చేశామన్నారు. తెలంగాణ రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి



ఉందని స్పష్టం చేశారు. మూడు నాలుగేళ్లలోనే నిజామాబాద్ ప సుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందని చెప్పారు. ప్రపంచంలో పసుపునకు డిమాండ్ ఉన్న దృష్ట్యా అందులో ఉండే ఔషధ గుణాలపై ప్రచారం నిర్వహిస్తోందని పేర్కొన్నారు. తెలంగా ణ రాష్ట్రం ఇక్కడి పాలకులకు ఎటిఎంగా మారిందని, రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన కెసిఆర్ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందా? లేదా అంటూ ఆయన ప్రజలను ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినా గత ప్రభుత్వంలోని పెద్దలపై ఎలాంటి కేసులు లేవన్నారు. అన్ని వర్గాల సహకారంతో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని అన్నారు. ఇక్కడ కూడా బిజెపి సర్కార్ రాబోతోందని అన్నారు. ఆదివాసీలు

ఉండే అటవీ ప్రాంతాలను అల్లకల్లోం చేస్తున్న మావోయిస్టులను వచ్చే ఏడాది మార్చిలోగా అంతం చేస్తామని స్పష్టం చేశారు.

అనేకమంది అమాయకులను హతం చేసిన నక్సలైట్ల విషయంలో ఎలాంటి సానుకూలత ఉండబోదన్నారు. అలాంటి వ్యక్తులతో చర్చలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్‌కు మద్దతుగా మాట్లాడేవారు వారి బాధితుల కుటుంబాల పరిస్థితి ఎలా ఉందో ముందు తెలుసుకోవాలని హితవు పలికారు. అయినా ఆయుధాలు చేతిలో ఉన్న వారితో చర్చలు జరిపే ప్రసక్తే లేదన్నారు. మావోయిస్టులకు లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని గుర్తు చేశారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు నుంచి నక్సల్ ముక్త్ భారత్ వరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నో విజయాలు సాధించిందన్నారు. తాజాగా ఉగ్రవాదులను అంతం చేయడంలో సైతం భారత్ చూపిన తెగువను ప్రపంచ దేశాలు అభినందిస్తున్నాయని అన్నారు. ఉగ్రవాదులను అంతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని స్పష్టం చేశారు. అనంతరం కంఠేశ్వర్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు.

**పసుపు రైతుల కలను నెరవేర్చిన మోడీ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

పసుపు రైతుల దశాబ్దాల కలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో పసుపు సాగవుతున్నా ఈ ప్రాంతంపై ప్రేమతో ప్రధాని మోడీ, అమిత్ షా నిజామాబాద్‌లో పసుపు బోర్డు కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ ప్రాంత రైతులకు కేంద్రం అండగా ఉందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..

పసుపు రైతుల అనేక పోరాటాల ఫలితంగా పసుపు బోర్డు వచ్చిందని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఆకాంక్షలను గుర్తించి బోర్డును మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు. నిజామాబాద్‌లో బోర్డు ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. ఇందుకోసం ఎంపి అర్వింద్ ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ రైతులను రాజులుగా చేయడానికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపిలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, అర్వింద్, నిజామాబాద్ అర్బన్ ఎంఎల్ఎ ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## హైకమాండే ఫైనల్

- క్రమశిక్షణ సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నారు
- కొండా దంపతులు మారని పార్టీ లేదు
- నోటీసులు ఇచ్చిన విషయం చెప్పకుండా బడాయి ప్రదర్శిస్తున్నారు
- మాజీ ఎంపి రామసహాయం పేరెత్తితే సహించం
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా సంయమనం పాటిస్తున్నాం
- వరంగల్‌లో కొండా వ్యతిరేక కూటమి ఎంఎల్ఎలు, నేతల భేటీ

హన్మకొండ,జూన్ 29(వార్త వేదిక సూర్య): మాజీ ఎంఎల్సి కొండా మురళి అంటే ఎవరికీ భయం లేదని, ఆయన చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలపై అధిష్ఠా నం నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంఎల్సి బస్వరాజు సారయ్య అన్నారు. ము రళికి ఇచ్చిన షోకాజ్ నోటీసుకు వివరణ ఇచ్చే ముం దు తన డాబు తగ్గకుండా ఉండేందుకు అధిష్ఠా నం నిర్ణయాలను ధిక్కరించే విధంగా ఉన్నాయ ని వారు వ్యాఖ్యానించారు. హన్మకొండలోని ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెం దిన ఎంఎల్ఎలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, ఎంఎల్సి బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సమావేశమయ్యారు. అనంతరం వారు మీడి యాతో మాట్లాడారు.

మిగతా 2లో..



## జూనియర్ డాక్టర్లు సమ్మె విరమణ

హైదరాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో ప్రభు త్వ హాస్పిటళ్లలో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. మెడికోలకు భారీ గా స్టైపెండ్ పెంచింది. ఒకేసారి 15శాతం పెంచు తూ ఆదివారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్, డెంటల్ విద్యార్థులతో

మిగతా 2లో..

## ఇక్కడ బిజెపికి అధికారం కల్ల

- ఢిల్లీ పెద్దలకు రేవంత్ సర్కార్ ఎటిఎంలా మారిందంటూనే విచారణ ఎందుకు జరపరు?
- ఒక్క పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు..?
- అమిత్ షాకు కెటిఆర్ కౌంటర్



హైదరాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య): కేంద్రంలో అధి కారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడు గడుగునా ఈ ప్రాంత ప్రజల గొంతు కోస్తున్న పచ్చి తెలంగాణ వ్యతిరేకి బిజెపి రాష్ట్రంలో ఎప్పు టికీ అధికారంలోకి రాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సిబిఐ, ఇడిలతో వెంట నే విచారణ జరపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. ఆర్.ఆర్. టాక్స్ పేరిట రాహుల్- రేవంత్ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని గతంలో ఆరోపించిన ప్రధాని మో డీ, ఇప్పటి వరకు దర్యాప్తుకు ఆదేశించక పోవడానికి కారణమేంటో చెప్పాలన్నారు. దేశ ప్రధాని హెూదాలో మోదీ, కేంద్ర హెూంమంత్రిగా అమిత్ షా తెలంగాణకు వచ్చి సిఎంపై కేవలం

మిగతా 2లో..



## త్వరలో కర్ణాటక సిఎంగా డికె శివకుమార్!

కర్ణాటక,జూన్ 29(వార్త వేదిక సూర్య): ప్రస్తుతం కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న డికె శివకుమార్ 2,3 నెలల్లో సిద్దరామయ్య స్థానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ ఏ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు. కొద్ది నెలలుగా కర్ణాటకలో ముఖ్య మంత్రిని అధిష్టానం మార్చే అవకాశం

మిగతా 2లో..

## ఎంపీ రఘునందన్‌కు మళ్లీ బెదిరింపు కాల్

హైదరాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య): ఎంపీ రఘునందన్ రావుకు ఆదివారం మళ్లీ బెదిరింపులు వచ్చాయి. తమ బృందాలు హైదరాబాద్‌లో ఉన్నాయని, దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు సవాల్ చేశారు. దీనిపై రఘునందన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం యశోద హాస్పిటల్‌లో కాలికి ఆపరేషన్ చేయించుకుని రఘునందన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం



మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 9489556347, 7365035440 నంబర్ల నుంచి తనకు నుంచి బెదిరింపులు వచ్చాయని ఆయన పోలీసులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు

మిగతా 2లో..



## బిజెపికి కొత్త సారథి ఎవరో?

హైదరాబాద్, జూన్ 29(వార్త వేదిక సూర్య): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవికి నగరా మోగింది. గత ఎనిమిది నెలలుగా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# త్వరలో కర్ణాటక సిఎంగా డికె శివకుమార్!

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ప్రచారం సాగుతోంది. సెప్టెంబర్ తర్వాత కర్ణాటక రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయని ఈ మధ్యనే సహకార శాఖమంత్రి కెఎన్. రాజన్న సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే డికె శివకుమార్ కు సన్నిహితుడైన ఇక్బాల్ హుస్సేన్ చేసిన తాజా ప్రకటన చర్చనీయాంశం అయింది. కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు డికె శివకుమార్ తీవ్రంగా కృషి చేశారన్న విషయం అందరికీ తెలుసునని, అధిష్టానం కూడా డికె శివకుమార్ పట్ల సానుకూల ధోరణితోనే ఉందని హుస్సేన్ తెలిపారు. ఊహాగానాల మీద తనకు నమ్మకం లేదని, ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా హైకమాండ్ కు తెలుసునని, తగిన సమయంలో కాంగ్రెస్ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకుంటుందన్న పూర్తినమ్మకం తనకు ఉందని ఇక్బాల్ హుస్సేన్ వివరించారు. 2024 మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత సీఎం పదవికి సిద్దరామయ్య, శివకుమార్ మధ్య గట్టి పోటీ నెలకొంది. అధిష్టానం నచ్చచెప్పడంతో డికె శివకుమార్ డిప్యూటీ సీఎం పదవి చేపట్టారు. అప్పట్లోనే

రొటేషన్ సిఎం ఫార్ములా అంటూ వార్తలు వచ్చాయి. అంటే రెండున్నర ఏళ్లపాటు సిద్దరామయ్య, మరో రెండున్నర సంవత్సరాల పాటు డికె శివకుమార్ ముఖ్యమంత్రిపదవిలో కొనసాగుతారనే ప్రచారం సాగింది. అయితే,దీనిని అధికారికంగా పార్టీ నాయకత్వం ధ్రువీకరించలేదు. ముఖ్యమంత్రి మార్పు వార్తలను కేవలం ఊహాగానాలుగా సిఎం సిద్దరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్దరామయ్య తోసి పుచ్చారు.

2023లో కాంగ్రెస్ హైకమాండ్ సిద్దరామయ్యను సీఎంగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాగా ప్రస్తుతం కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా, డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న డికె శివకుమార్ ఎన్నడూ తాను ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు సుస్పష్టంగా చెబుతూ వచ్చారు. 2023 లో సిద్దరామయ్యను సిఎంగా నిర్ణయించిన కాంగ్రెస్ అధిష్టానమే త్వరలో డికె విషయంలోనూ కచ్చితంగా నిర్ణయం తీసుకుంటుందని, ఇక్బాల్ హుస్సేన్ ఇతరులు అంటున్నారు.

## ఎంపీ రఘునందన్‌కు
# మళ్లీ బెదిరింపు కాల్

(మొదటి పేజీ తరువాయి)

తనను చంపడానికి 5 బృందాలు రంగంలోకి దిగినట్లు వారు హెచ్చరించారని పేర్కొన్నారు. తమ సమాచారం దొరకదని, తాము ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని బెదిరించారని ఆయన వివరించారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేశారని రఘునందన్ వెల్లడించారు. కాగా, ఇటీవల గుర్తుతెలియని వ్యక్తుల నుంచి పలుమార్లు రఘునందన్‌కు బెదిరింపులు వచ్చాయి. దీనిపై ఆయన డీజీపీతో పాటు సంగారెడ్డి, మెదక్ ఎస్పీలకు ఫిర్యాదు చేయగా.. అదనపు భద్రత కల్పించారు.

# భద్రాద్రి గిరిజనంపై ప్రధాని ప్రశంసలు

**ఖమ్మం :** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా గిరిజన మహిళలు శ్రమ గురించి ప్రస్తావించడంతో వారి ఘనత జాతీయ స్థాయిలో మార్మోగినట్లయింది. భద్రాచలం పట్టణంలో శ్రీరామ జాయిం ట్ లయబిలిటీ గ్రూపు, శ్రీలక్ష్మీగణపతి జాయింట్ లయబిలిటీ గ్రూ ప్, దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లు తయారుచేసే మిల్లెట్ బిస్కెట్ల ఘనత గురించి మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. "నా ప్రియమైన దేశప్రజలారా..



మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉంది.. మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారు.. తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు. ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారు. వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారు. నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు నుండి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో వెళ్తున్నాయి. భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారు. మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారు. వారు గిరి శానిటరీ ప్యాడ్లు తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారు. అది కూడా చాలా సరసమైన ధరకు' అంటూ భద్రాద్రి మహిళల ఘనతను ప్రశంసిస్తూ ఆయా మహిళలకు అభినందనలు తెలిపారు. భద్రాద్రి గిరిజన మహిళలు మిల్లెట్ బిస్కెట్లనే కాకుండా సూక్ష్మ, చిన్న =తరహా పరిశ్రమల ద్వారా తయారుచేసే వివిధ రకాల సబ్బులు షాంపూలు, కరక్కాయ పౌడర్ తేనె, న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు గిరిజనులకు సంబంధించిన ప్రొడక్ట్స్ కూడా తయారు చేస్తున్నారు. వీటిని బహుళ ప్రాచుర్యంలోకి తేవడానికి ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, హైదరాబాద్‌లోని గవర్నర్ రాజ్‌భవన్‌లో కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు,ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు , ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కోసం ఐటిడిఎ భద్రాచలం నుండి మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు ఢిల్లీకి పంపించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ గ్రూప్‌నకు చెందిన మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలను ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు.

### మహిళలకు భద్రాద్రి కలెక్టర్ అభినందన

భద్రాచలం పట్టణంలోని శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్‌ను కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం సందర్శించి అక్కడి మహిళలను అభినందించారు. ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఐటిడిఎ భద్రాచలం పేరును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.




# హైకమాండే ఫైనల్

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ.. కొండా మురళి క్రమశిక్షణ కమిటీకి తప్పుడు వివరాలు ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు. పార్టీని దెబ్బతీసేలా మాట్లాడి.. ఇప్పుడు అసలు విష యం తప్పుదోవపట్టేలా చేశారని మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంఎల్ఏలకు వ్యతిరేకంగా మాట్లాడడమే కాకుండా.. తప్పుడు వివరాలను ఇచ్చి.. మీడియా ఎదుట మళ్లీ ఎంఎల్ఏలపై దురుసుగా మాట్లాడారని అన్నారు. ఎంఎల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కొం డా మురళి మారని పార్టీ లేదు.. అవకాశాన్ని బట్టి పార్టీలు మారడం.. వ్యక్తులను, లీడర్లను దూషించడం పరిపాటేనని అన్నారు. ఆయన 38 ఏళ్ళుగా అందరికీ అండగా ఉంటూ.. పార్టీని కాపాడుతున్నానని చెబుతున్నారని, కొండా దంపతులు ఇప్పటి వరకు టిడిపి, కాంగ్రెస్, వైఎస్సార్ సిపి, బిఆర్ఎస్‌లో వరుసగా మారుతూ వస్తున్నారని అన్నారు. గత ఎన్నికల ముందే వారు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరార, వారు ఏనాడూ కాంగ్రెస్‌లో కుదురుగా లేరన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అందరి కంటే ఎక్కువసార్లు పార్టీ మారింది వారేనని అన్నారు.

ఇక పార్టీలు మారడమే కాకుండా, పార్టీ శ్రేణులను, పార్టీ పరిస్థితులను భ్రష్టుపట్టించడం వారి నైజం అన్నారు. క్రమశిక్షణ కమిటీ పిలవకుండానే తనంతట తానే గాంధీభవన్‌కు వచ్చి ఆయనతంటా ఆయనే వివరాలు సమర్పించానని మీడియా ముందు చెప్పారని, నోటీసులు ఇచ్చిన విషయం చెప్పకుండా దాటవేసి తన డాబును ప్రదర్శించారని అన్నారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పిలుపు మేరకు వచ్చినా.. ఆయన తన గొప్పను చాటుకోవడానికి, మీడియాలో హైలెట్ కావడానికి క్రమశిక్షణ కమిటీ పిలువలేదని చెప్పారని , మల్లు రవి మాత్రం జూలై 5వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించగా.. కొండా మురళి వచ్చారని చెప్పారని అన్నారు.. ఆయన తీరు ఎప్పుడూ ప్రజలను, పార్టీ నేతలను తప్పుదోవ పట్టించే విధంగానే ఉంటుందన్నారు. కొండా మురళి చేసిన ప్రకటన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుల మనోభావాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ విషయాలను క్రమశిక్షణ కమిటీ గుర్తించాల్సి ఉంటుందన్నారు. అనేకసార్లు ఎన్నికల్లో ఓడిపోయి.. ప్రజలకు, శ్రేణులకు దూరం అయ్యారన్నారు.

ఇక మంత్రిగా ఉండి గత పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీకి మెజార్టీ సాధించలేదని తామెన్నడూ ఓడిపోలేదని ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు. 2012లో పరకాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సిపి అభ్యర్థిగా, 2018 కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓడిపోయారు. 2008లో కొండా సురేఖ ఎంపి అభ్యర్థిగా ఓడిపోయారని, 2001లో కాంగ్రెస్ నుంచి సంగెం జడ్పిటిసి స్థానం నుంచి బరిలో నిలిచి కొండా మురళి ఘోర పరాజయం చవిచూశారని అన్నారు. 2018లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా ఉన్న కొండా దంపతుల ప్రవర్తన నచ్చక కెసిఆర్ మళ్లీ టికెట్ కేటాయించేందుకు నిరాకరించారని వ్యాఖ్యానించారు. ఇది కొండా దంపతుల కుటిల, రౌడీ రాజకీయాల్లోని గణచరిత్ర అని ఎద్దేవా చేవారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేకసార్లు పార్లమెంట్ సభ్యుడిగా, శాసనసభ్యుడిగా ఎన్నికై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్న రామ సహాయం సురేందర్ రెడ్డిపై పూర్తిగా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

1996 లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సురేందర్ రెడ్డి పోటీ చేసి, తెలుగుదేశం అభ్యర్థి అజ్మీరా చందులాల్ చేతిలో ఓడిపోయారన్నారు. 1996 ఎన్నికల తర్వాత సురేందర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారని అన్నారు. ఆ తర్వాత ఆయన ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత వరంగల్ పార్లమెంట్ ఎస్సిలకు, మహబూబాబాద్ ఎస్టిలకు రిజర్వ్ అయిందన్నారు. సురేందర్ రెడ్డి నియోజకవర్గాల పునర్ విభజనలో సీటు లేకుండా చేశారని, అందుకే ఆయన తమపై కక్షగట్టి ప్రస్తుత వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పునర్ విభజనకు ముందే (12 ఏళ్ల) ఆయన రాజకీయాల నుంచి విరమణ తీసుకున్నారన్నారు. కాంగ్రెస్‌కు నిస్వార్థంగా సేవలందించిన సురేందర్ రెడ్డిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం కొండా మురళి చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.

## ఇక్కడ బిజెపికి
# అధికారం కల్ల

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు.

పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూ టలు పంపుతున్న కాంగ్రెస్ సిఎం అ క్రమాలకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయదా..? అని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌తో బిజెపి కుస్తీ, తెలంగాణ లో మాత్రం దోస్తీ అన్నట్టుగా సాగు తున్న కుమ్మక్క రాజకీయాలతోనే రేవంత్‌ను బిజెపి పెద్దలు వెనకేసుకొస్తున్నారని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఢిల్లీ కాంగ్రెస్‌పార్టీ పెద్దలకు తెలంగాణలోని రేవం త్ సర్కార్ ఎటిఎంలా మారిపోయిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన అమిత్ షా, కేంద్ర హెూం మంత్రి హెూదాలో విచారణకు ఆదేశించి నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే బిఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకనే రేవంత్‌ను పావుగా వాడుకుంటున్నారన్న ఆరోపణల్లో నిజం ఉందనుకోవాల్సి వస్తుందని అన్నారు.

### కాళేశ్వరంపై బురదజల్లడమే పని

ధాన్యం దిగుబడిలో పంజాబ్‌నే తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడం లో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అమిత్ షా బురదజల్లడం అత్యంత దురదృష్టకరం అని కెటిఆర్ పేర్కొన్నారు. ఎనిమిది మంది ఎంపిలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూ రు చేయకుండా బిజెపి చేస్తున్న అన్యాయాన్ని నా లుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉంటారని చెప్పారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డు కు నిధులు కేటాయించకుండా.. పసుపు బోర్డు ఆఫీసుకు రిబ్బన్ కట్ చేస్తే నయాపైసా ప్రయోజనం ఉండదని విమర్శించారు. పసుపు బోర్డు కా ర్యాలయానికి సొంత భవనం నిర్మించకుండా కెసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ఎంఎల్ఎ క్యాంపు కా ర్యాలయంలోనే ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. అసలు ఒక్క పసు పు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం అతిపెద్ద జోక్ అంటూ ఎద్దేవా చేశారు. పసుపు బోర్డు కార్యలయాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హెూటల్ ఏర్పాటు చేస్తున్నామని ఈ జనవరి 14న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తే, ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని మరోసారి అమిత్ షా ప్రారంభించడం బిజెపి చేసే జుమ్లా పనులకు, చెప్పే జూఠా మాటలకు నిదర్శనం అని కెటిఆర్ విమర్శించారు.

### కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసింది

నదుల అనుసంధానం ముసుగులో ఎపిలోని టిడిపి ప్రభుత్వం చేపట్టిన బనకచర్లకు కేంద్రం బంగారు బాటలు వేయడం గోదావరిపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాయడమే అని కెటిఆర్ మండిపడ్డారు.

విభజన చట్టం ప్రకారం అడవిబిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు కర్మాగారానికి పాతరేసి, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఐటిఐఆర్ ప్రాజెక్టును కూడా రద్దు చేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రో హం చేసిందన్నారు. పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తిపలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

## జూనియర్ డాక్టర్లు
# సమ్మె విరమణ

(మొదటి పేజీ తరువాయి)

పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాన్ని సైతం ప్రభు త్వం పెంచింది. ఈ పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ.29,792, పిజి డాక్టర్లకు ప్రథమ సంవత్సరంలో రూ.67,032, ద్వితీయ సంవత్సరంలో రూ.70,757, ఫైనల్ ఇయర్‌లో రూ.74,782 చొప్పున స్టైపెండ్ అందనుంది.

సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లకు ప్రథమ సంవత్సరంలో రూ.1,06, 461, రెండో ఏడాదిలో రూ.1,11,785, మూడో ఏడాదిలో రూ.1,17,103 చొప్పున స్టైపెండ్ అందనుంది. అలాగే, సీనియర్ రెసిడెంట్లకు డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.92,575 నుంచి రూ.1,06,461 పెంచుతున్నట్టు ప్రభుత్వం జిఒ లో పేర్కొంది. మెడికోలకు పెరిగిన స్టైఫండ్‌తో దక్షి ణ భారతదేశంలోనే అత్యధిక స్టైఫండ్స్ చెల్లిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

### పెంచిన స్టైపెండ్ ప్రతి నెలా 10న చెల్లించాలని మంత్రి ఆదేశాలు

రాష్ట్రంలో మెడికోలకు పెంచిన స్టైపెండ్‌ను ఇకపై ప్రతి నెలా 10వ తేదీన చెల్లించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంవత్సరానికి సరిపడా స్టైఫండ్స్ చెల్లించేందుకు అవసరమైన బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పెండింగ్ స్టైఫండ్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది.

సోమవారం జూడాల ఖాతాల్లో స్టైఫండ్ డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బంది ఉద్యోగ కాలాన్ని మరో ఏడాది పాటు పెంచుతూ ఆర్థిక శాఖ జిఒ విడుదల చేసింది. దీంతో వీరికి రెగ్యులర్ వేతనాలు చెల్లించేందుకు మార్గం సుగమం అయింది.

### మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఫాకల్టీ సమస్యకు చెక్

ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఫాకల్టీ సమస్యకు చెక్ పెడుతూ పలు చర్యలను ప్రభుత్వం తీసుకుంది.ఇప్పటికే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయగా, సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను సైతం త్వరలోనే భర్తీ చేయనున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డిఎంఇ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇందుకోసం ప్రభుత్వం ప్యానెల్ ఇయర్ రిలాగ్జేషన్ సైతం ఇచ్చినట్టు మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు తెలిపారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 308 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలతో అన్ని మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్ఒడిల సమస్య తీరనున్నది. అర్హత కలిగిన 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది. ఈ ప్రమోషన్లతో రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, టీచింగ్ హాస్పిటళ్లకు రెగ్యులర్ సూపరింటెండెంట్లు రానున్నారు.

రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపికి కొత్త సారథి ఎవరో?

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్న రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూలు ప్రకటించారు. మరో ఏడాది పాటు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా కొనసాగుతారని రెండు నెలల క్రితం వార్తలు కూడా వచ్చాయి. అయితే అనూహ్యంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ నేతలు, బయటి నుంచి వచ్చిన నేతల మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నదనే వాదనలు ఉన్నాయి. కేంద్ర గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పదవీ కాలం గతేడాది అక్టోబర్ నెలలోనే ముగిసినా నూతన అధ్యక్షుడి నియామకంలో పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నది. సికింద్రాబాద్ నుంచి రెండోసారి ఎంపీగా జీ కిషన్ రెడ్డి విజయం సాధించడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కొత్తవారికి అప్పగించాలని నిర్ణయించారు. పార్టీ నియామావళి ప్రకారం ఒకే వ్యక్తికి ఒకే పదవి అనేది ఉండటంతో ముఖ్య నాయకులు అధ్యక్ష పదవిని సాధించుకునేందుకు తమవంతు ప్రయాత్నాలు మొదలు పెట్టారు. అదిగో ఇదిగో అంటూ చెబుతున్నారు కాని ఎన్నికలకు సంబంధించి స్పష్టమైన నిర్ణయాన్ని ఢిల్లీ పార్టీ పెద్దలు ప్రకటించకపోవడం ఆశావహులతో పాటు కార్యకర్తలకు మింగుడుపడలేదు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర శాఖలో ఆరెస్సెస్ గ్రూపు, బీఆర్ఎస్ అనుకూల గ్రూపు, బయట నుంచి చేరిన వారి నాయకత్వంలో ఇలా పలు గ్రూపులు కొనసాగుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒక గ్రూపు అంటే మరో గ్రూపునకు సరిపడకపోవడం మూలంగా విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయంటున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య నాయకులకు గట్టిగానే హెచ్చరికలు చేసినప్పటికీ గ్రూపు విభేధాలు సమసిపోలేదు. పార్టీ దూకుడును చూసి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నాయకులు గత్యంతరం లేక బయటకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. పార్టీ అభివృద్ధి కోసం కోసం ఎంత పనిచేసినా విలువ ఇవ్వడం లేదని, దిక్కులేక వచ్చిన నాయకులుగా చూస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎపీ జితేందర్ రెడ్డి కేంద్ర మంత్రి అమిత్ షా ముందే ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్‌తో అంటకాగుతున్నందున ఇక పార్టీ కోసం పనిచేయడం వృథా అంటూ ఇద్దరు నాయకులు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఒక దశలో సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్ కూడా తన దారి తాను చూసుకుంటున్నారని పార్టీ పెద్దలకు సంకేతాలు వెళ్లాయని సమాచారం. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పోరాడేందుకు సిద్ధంగా లేదనే విధంగా పరిస్థితులు మారాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఢిల్లీ పెద్దలు అప్రమత్తమై.. ఈటలను సముదాయించారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కొందరి నాయకుల నుంచి సమాచారం స్వీకరించామని, అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందంటూ.. ముమ్ముందు మంచి అవకాశాలు వస్తాయని, పార్టీ కోసం పనిచేయాలని చెప్పి పంపించారని తెలిసింది.

### బీసీకి ఇస్తారా? ఓసీకి ఇస్తారా?

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన విజయవంతంగా పూర్తి చేసింది. బీసీ జనాభా 56 శాతం పైబడి ఉందని లెక్కలు తేల్చింది. తెలంగాణ మోడల్ ను దేశ వ్యాప్తంగా చేపట్టాలని రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములలో మున్నూరు కాపులు, యాదవులు, ముదిరాజులు, పద్మశాలీల ఓట్లు క్రియాశీలకంగా ఉన్నాయి. ఈ కులాల నుంచి అధ్యక్ష పదవికి ఎంపిక చేస్తారా? ఇతర కులాల నాయకులకు పెద్ద పీట వేస్తారా? అనేది తెలియడం లేదు. ఓసీ నాయకుడిని ఎంపిక చేస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి విమర్శలు వచ్చే ప్రమాదం కూడా ఉందని, ఏం నిర్ణయం వెలువరిస్తారో తెలియడం లేదని ఒక నాయకుడు తెలిపారు. తాను కూడా పోటీలో ఉన్నానని, 1995 నుంచి హిందూ వాహినిలో పనిచేస్తున్నానని గోషామహల్ ఎమ్మెల్యే టీ రాజాసింగ్ తాజాగా ప్రకటన చేశారు. 2009లో మంగళ్‌హాట్ డివిజన్ నుంచి కార్పొరేటర్ టికెట్ కోసం ప్రయత్నించగా ఇవ్వలేదని, కసితో టీడీపీలో చేరి కార్పొరేటర్ గా గెలుపొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.






### రేసులో చాలా మంది!

బీజేపీ నాయకులు ఎస్ రామచందర్ రావు, ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఎం రఘునందన్ రావు, డీకే అరుణతో పాటు బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, కాసం వెంకటేశ్వర్లు ఇలా ఎవరికి వారుగా తమకంటే తమకే పదవి దక్కాలని ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలుస్తున్నది. వీరితో పాటు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేరు కూడా విన్పించింది.

అయితే.. మరోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా లేనని, కేంద్ర మంత్రి పదవి బాగుందని చెప్పిన ఆయన తేల్చేశారు. అయితే అధ్యక్షుడి ఎంపికలో అధిష్ఠానం ముందు చూపుతో నిర్ణయం తీసుకునే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తున్నది.






## ఉజ్జయిని మహంకాళి ఆలయంలో కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు

## సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**జూన్ 29 (వార్త వేదిక సూర్య):** అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.



ఆదివారం డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ ప్రాంతాల్లో సిసి రోడ్ల పనుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

## ఎలైట్ ఉమేన్స్ నేషనల్ లేవేల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2025 ప్రారంభించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** ఎలైట్ ఉమేన్స్ నేషనల్ లేవేల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2025 కార్యక్రమం ఆదివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో టాప్ 12 మంది



బాక్సర్స్ పాల్గొనడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు.

అలాగే ఈ కార్యక్రమంలో ఒలింపిక్స్ మెడలిస్టులు, వరల్డ్ ఛాంపియన్స్ పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు స్టేట్ సెక్రటరీ రవీందర్, అధ్యక్షులు మన్మోహన్, సరూర్ నగర్ స్టేడియం కోచ్ కుమార్, నిజాం కాలేజ్ గ్రౌండ్ బాక్సింగ్ కోచ్ దుర్గ ప్రసాద్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**ఎల్ బి నగర్, జూన్ 29(వార్త వేదిక సూర్య):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరాంహిల్స్ కాలనీ కమ్యూనిటి హాల్‌లో భీమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి మరియు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## నర్సబాయికుంట అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరైనా..

# మురికి కూపంగానే!

### దోమల కాటుకు ప్రజలు బలి: నర్సబాయికుంట సుందరీకరణ నిధులతో ప్రజాధనం గోవిందా? బిఆర్ఎస్ ప్రశ్న

**మైలర్‌దేవ్‌పల్లి, 29 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిఆదేశాల మేరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సాయిబాబా నగర్, ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ), నర్సబాయికుంట ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వారు ఆ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను మీడియాకు వెల్లడించారు.



#### నర్సబాయికుంట సుందరీకరణలో అవినీతి ఆరోపణలు

2016లో నర్సబాయికుంట సుందరీకరణలో భాగంగా పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ. 1.15 కోట్లు మంజూరు చేసింది. అయితే, నిధులు ఖర్చు చేసినప్పటికీ పార్క్ పనులు పూర్తి కాలేదని, ప్రజలకు అందుబాటులోకి రాలేదని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రస్తుతం నర్సబాయికుంట మురికినీటితో నిండి, దోమలకు ఆవాసంగా మారిందని, దీనివల్ల స్థానికులు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అదనంగా రూ. కోటి మంజూరు చేసి మొత్తం రూ. 2 కోట్లకు పైగా ఖర్చు చేసినా, కుంట సుందరీకరణ జరగకపోగా మురికి కుంటగా మారిందని వారు పేర్కొన్నారు. ఈ రెండు కోట్ల రూపాయల ప్రజాధనం ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. నర్సబాయికుంట చుట్టూ సుందరీకరణ పనులు వెంటనే ప్రారంభించి, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటల సామాగ్రిని ఏర్పాటు చేయాలని, లేకపోతే ఇది మరో డంపింగ్ యార్డుగా మారుతుందని హెచ్చరించారు. సాయిబాబా నగర్ - శివరాంపల్లి రైల్వే స్టేషన్ రహదారి సమస్యలు సాయిబాబా నగర్ నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు ఉన్న రహదారి పక్కన ఫుట్‌పాత్‌లను కొందరు సొంత అవసరాలకు ఆక్రమించుకుంటున్నారని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. మరికొందరు పెద్ద లారీలను అడ్డుపెట్టి రోడ్డుపైనే కట్టెల వ్యాపారం చేస్తున్నారని, దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని వివరించారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, కొందరు స్థానిక నాయకులు వ్యాపారులతో కుమ్మక్కై చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు పేర్కొన్నారు.

#### ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ) ప్రధాన రహదారి దుస్థితి

ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ) ప్రధాన రహదారిపై మూడు సంవత్సరాల క్రితం సీవరేజ్ పైపుల పనుల కోసం రోడ్డును తవ్వి, ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేయడం వల్ల పాదచారులతో పాటు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు, స్కూల్ వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

ఈ సమస్యలపై స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే తక్షణమే దృష్టి సారించి, కట్టెల వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని, ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ) వద్ద ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, ఎడ్ల కాడ సూర్యం, కిరోసిన్ మల్లేష్, డి. ఆనంద్, బాల్ రాజ్, మైసిరెడ్డి రత్నం, జి. రాజు, ప్రవీణ్, చికెన్ రాజు, జగదీష్, కార్తీక్, సురేష్, ఈశ్వర్, వెంకటరమణ, క్రాంతి, అరుణారెడ్డి, సరిత, మహేష్, పద్మ, పుష్ప, లావణ్య, మహాదేవమ్మతో పాటు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



25 ఏళ్ల సంఘ పయనం



## ఆదర్శంగా నిలుస్తున్న శ్రీ సత్య సాయి పొదుపు సంఘం

### పొదుపే భవిష్యత్తుకు బంగారు బాట - ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్

### సంఘాల అభివృద్ధే సమాజ అభివృద్ధికి బలమైన పునాది - తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రజా భవన్‌లో ఆదివారం, మార్కండేయ నగర్ శ్రీ సత్యసాయి పొదుపు సంఘం 25వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఇతర సంఘాల ప్రతినిధులు, అతిథులు పాల్గొన్నారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది.

అనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ జమా-ఖర్చులు, ఆదాయ-వ్యయాలు, ఆస్తి-బాధ్యతల వివరాలను సభకు ప్రవేశపెట్టారు. ప్రతి సభ్యునికి వెండి కాయిన్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... పొదుపు అనేది ప్రతి కుటుంబ ఆర్థిక స్థిరతకు మూలస్తంభం. పొదుపు చేయగలిగితేనే మన భవిష్యత్తు భద్రమవుతుంది. శ్రీ సత్య సాయి పొదుపు సంఘం 25 సంవత్సరాల పయనాన్ని పూర్తి చేసి విజయవంతంగా ముందుకెళ్తుండటం గర్వకారణం. సభ్యుల చురుకైన పాల్గొనటం, సంఘ కమిటీ ప్రతినిధుల నిరంతర శ్రమ ఈ అభివృద్ధికి బలమైన బాటలు వేశాయి. ఈ వార్షికోత్సవ వేడుకలు సంఘ విజయానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇలాంటి సంఘాలు సమాజ నిర్మాణానికి ఆదర్శంగా నిలవాలి, అని హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ....


పొదుపుఅనేది కుటుంబాభివృద్ధికి, ఆర్థిక స్థిరతకు మూలాధారం. 25 ఏళ్లుగా శ్రీ సత్య సాయి పొదుపు సంఘం నిరంతరంగా సేవలందిస్తూ అనేక కుటుంబాలకు ఆదారంగా నిలవడమే కాకుండా, సమాజంలో ఆర్థిక దృఢత్వాన్ని కలిగించింది. సభ్యుల ఐక్యత, కమిటీ ప్రతినిధుల నిస్వార్థ సేవే ఈ సంఘ విజయానికి మూల కారణాలు. ఇలాంటి సంస్థలు స్థానిక స్థాయిలో అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయి. ఈ విజయాన్ని మరింత పెద్ద స్థాయికి తీసుకెళ్లాలనే మా ఆశయానికి ఇవే ప్రేరణలు, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో పలు సంఘాల ప్రతినిధులు కేంచే లక్ష్మి నారాయణ , పడమటి శ్రీధర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్ సంఘం ముఖ్య సలహా దారులు గద్దె యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ,పగిడిమర్రి విష్ణు, ఉపాధ్యక్షులు మునగపటి విష్ణు,సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలక వర్గ సభ్యులు కంది అశోక్, కైరంకొండ శంకర్, వీడేం రమేష్, శిరాందాస్ నరేందర్, గంజి నరేష్,భాత్కు విజయ్ కుమార్, బుసం భానుచందర్, గంజి ధనుంజాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణపై ప్రధాని మోదీ పిలుపు

### మన్ కీ బాత్‌లో ఉజ్వల సందేశం : డివిజన్ -2 అధ్యక్షులు అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ - 2, లక్ష్మీగూడలో మన్ కీ బాత్ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అడికే రాజు నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, అదికే మహేందర్, బాల శ్రీనివాస్ యాదవ్, జోగు విజయ్, జున్ను పవన్, శివ శంకర్, అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, అభిలాష్, డి. వేణు టీవీ ద్వారా మన్ కీ బాత్ మోదీ సందేశం విక్షించారు. ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ వివిధ అంశాలపై ప్రసంగించారు. వాటిలో ముఖ్యమైనవి

ఎమర్జెన్సీ చీకటి రోజులు 1975-77 ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ ప్రజాస్వామ్యానికి కలిగిన ముప్పును ప్రధాని మోడీ వివరించారు.



యోగా ప్రాముఖ్యత అంతర్జాతీయ యోగా దినోత్సవం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీగా యోగా చేయాలని పిలుపునిచ్చారు. ట్రాకోమా రహిత భారత్ భారత్ అధికారికంగా ట్రాకోమా అనే కంటి వ్యాధి నుండి పూర్తిగా విముక్తి పొందిందని ప్రకటించారు. ఇది దేశ ఆరోగ్య రంగానికి గొప్ప విజయంగా అభివర్ణించారు. ధార్మిక యాత్రల ప్రాధాన్యత అమరనాథ్ యాత్ర జూలై 3 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రలు, పుణ్యక్షేత్ర సందర్శనలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

ప్రేరణాత్మక వ్యక్తుల కథలు చెనాబ్ బ్రిడ్జ్ నిర్మాణంలో పని చేసిన కార్మికులను ప్రశంసించారు. తెలంగాణాలో 3,000 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన వారు పాల్గొన్న ఒక ఘటనను ప్రస్తావించారు. మేఘాలయ ఏరి సిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని కూడా చెప్పారు.

సామాజిక భద్రతలో విస్తరణ 2015లో 25 కోట్ల మంది మాత్రమే సామాజిక భద్రత కింద ఉండగా, 2025 నాటికి 95 కోట్లకు పైగా పెరిగిందని వెల్లడించారు.

# స్థానిక ఎన్నికల్లో కామ్యూనిస్టులను గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్**




**రామన్నపేట,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
కమ్యూనిస్టులను గ్రామాల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని డబ్బు ప్రలోబాలకు లొంగకుండా నిబద్ధత కలిగిన కామ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు. వెల్లంకి గ్రామంలో జరిగిన సిపిఎం విస్తృత స్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులే అని ఉద్యమించే కామ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడతారన్నారు. కులం, మతం,డబ్బు ప్రలోబాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళ దేశానికే ఆదర్శంగా నిలిచి విద్యా, వైద్యం, కనీస వేతనాల అంశాల్లో అగ్ర బాగాన నిలిచిందాన్నారు. రాష్ట్రంలో గంగాదేవిపల్లి, ప్రగతినగర్ గ్రామాలు కమ్యూనిస్టుల పాలనలో ఆదర్శ గ్రామాలుగా నిలిచాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో నర్రా రాఘవరెడ్డి వంటి ఆదర్శ నాయకులను ఏకంగా ఆరు సార్లు గెలిపించి ఆదరించారని అన్నారు. గ్రామాల్లో ప్రజల గోడు పట్టని పెట్టుబడిదారులు గ్రామాలకు వచ్చి ఎన్నికల ముందు డబ్బులతో ప్రజలను మోసాగించాలని చూస్తున్నారని వారికి ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని అన్నారు. రామన్నపేట మండలంలో గ్రామాల్లో అర్హులైన పేదలకు రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. కనీసం ఇండ్లు లేని పేదలను ఎంపిక చేయకుండా గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తుందాన్నారు.ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులే తమకు నచ్చినట్లుగా ఎంపిక చేశారు. గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేస్తామని చెప్పి గాలోకొదిలేశారని అన్నారు. వెంటనే అనర్హులకు బదులుగా అర్హులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మాజీ సర్పంచ్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, బర్ల బాబురావు, సింగిల్ విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి,ఆవనగంటి స్వామి, కరకంటి మల్లయ్య, కన్నెబోయిన రాజాలింగం, తాటి పాముల సంతోష, మహేష్, తాటిపాముల మంగ, ఆవనగంటి హరీష్, ఎర్రోళ్ళ నర్సింహా, అంకేం నాగరాజు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన భా.జ.పా నాయకులు



**మోత్కూరు,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
మన్ కీ బాత్' 123 వ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి ప్రపంచంలో చాలా ప్రదేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. వాటిలో తెలంగాణలో 3000 మంది దివ్యాంగులు యోగా క్యాంప్ నిర్వహించడం చాలా ఆకట్టుకుందని మోడీ అన్నారు. అలాగే ఈసారి యోగా దినోత్సవం థీమ్ వన్ ఈచ్ వన్ హెల్త్ వసుధైవ కుటుంబాకానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు.

మన్ కీ బాత్ 123వ కార్యక్రమాన్ని ఆదివారం నాడు మండలంలోని దాచారం గ్రామంలోని 31 వ బూత్ లో బా.జ.పా. మండల నాయకులు వీక్షించారు.

అనంతరం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్టువంటి ఉచిత రేషన్ సన్నబియ్యంలో ఫోర్ట్ ఫైడ్ విటమిన్లతో కూడిన బియ్యంతో ఆ గ్రామ బా.జ.పా.నాయకుడు. చింతల నర్సిరెడ్డి, గారి ఇంట్లో సహపంతి భోజనం చేశారు

మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ , జిల్లా నాయకులు జమ్ము రమేష్, మండల నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, చింతల నర్సిరెడ్డి, ఎన్. ఆర్. ఐ. భీముడి తిరుమలరెడ్డి, మారుపాక రాజు, నరేందర్, చరణ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కనీస వసతులు లేని గురుకుల పాఠశాల, కళాశాలపై చర్యలు తీసుకోవాలి...

**- విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్**

**మోత్కూరు,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల , హాస్టల్ లో కనీస వసతులు లేకపోవడం పై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు పాఠశాల సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులు అక్కడి దారుణ స్థితిగతులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, హాస్టల్ గదుల్లో విద్యుత్ లేకపోవడం, స్విచ్ బోర్డులు పూర్తిగా కాలిపోయి పనిచేయని స్థితిలో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా, కిటికీలకు తలుపులు లేకపోవడంతో రాత్రివేళలలో దోమలు విద్యార్థులను కాటేస్తున్నాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఒకే గదిలో తరగతులు నిర్వ హిస్తూ అదే గదిలో విద్యార్థులు నిద్రించేలా చేస్తున్నారన్న వాస్తవం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా చెబుతోందన్నారు. బాత్రూమ్‌లలో నీటి సరఫరా లేకపోవడంతో విద్యార్థులు క్రింద నుంచి నాలుగోవ అంతస్తు వరకు నీరు మోసుకెళ్లాల్సిన పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల, కళాశాల నడుస్తున్న ఈ గురుకుల సంక్షేమ హాస్టల్లో పరిశుభ్రత లోపించడం, ఫిల్టర్ వాటర్ సిస్టం పని చేయకపోవడం వల్ల శుద్ధమైన తాగునీరు అందకుండా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీనిని వెంటనే రిపేర్ చేసి, అందుబాటులోకి తేవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాక, హాస్టల్ చుట్టూ ప్రహారీ గోడ లేకపోవడం భద్రతా సమస్యలకు దారితీసేలా ఉందని తెలిపారు. ఈ



పరిస్థితులన్నింటిపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే గురుకుల పాఠశాలను సందర్శించి అవసరమైన వసతులు కల్పించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయమై ప్రిన్సిపల్ ఐ.శారద ను వివరణ కోరగా, రెండు రోజులు కరెంటు వైర్లు కాలిపోవడం వల్ల కరెంట్ సప్లై లేక బాత్రూమ్‌లలో నీళ్లకు, విద్యార్థులు పడుకునే గదులలో ఇబ్బందులు జరిగిన మాట వాస్తవమే అన్నారు.

ఆర్. ఓ వాటర్ కూడా రిపేర్ చూపిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కాకుండా బయట నుంచి వాటర్ తెప్పించి విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.

# జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్

**- పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు**

**భువనగిరి,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. ఆదివారం రోజున భువనగిరి మండల మహాసభ తీరందాసు గోపి మీటింగ్ హాల్ నందు ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి, నెలకు 5వేల రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారులైనటువంటి చందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొన్నారు.

అనంతరం నూతన ప్రజానాట్యమండలి కన్వీనర్ గా బొల్లెపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ గా కొల్లూరు శ్రావణి, కమిటీ సభ్యులుగా బండారి మనిషా, కొన్ని గణేష్, రాజబోయిన రవి, రాజు, పాశం శ్రీను ఎన్నికైనారు.




# గుడి స్థలం కాపాడాలంటూ ఎమ్మెల్యేకి గౌడ కులస్తుల వినతి

**మోటకొండూరు,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
తమ కులదైవమైన కంట మహేశ్వర స్వామి గుడి స్థలాన్ని కాపాడాలంటూ నాంచారి పేట గ్రామస్తులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని కలిశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 2005 సంవత్సరంలో 8 గుంటల స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం తమ గౌడ సంఘానికి విక్రయించాడని తరువాత గౌడ కులస్తులందరూ 2008 -2009లో ఆలయ నిర్మాణం చేశామని అన్నారు. ఆ స్థలం తర్వాత గ్రామ కంఠంలో కూడా నమోదు కావడం జరిగిందని కాకపోతే గౌడ కులస్తులు అమ్మిన వ్యక్తిని నమ్మి కొన్న భూమిని పట్టా చేయించుకోకపోవడంతో అదే అదునుగా భావించి ఇప్పుడు తమకు బాట కావాలంటూ మళ్లీ తమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే అతనిపై చర్యలు తీసుకొని మా గుడి స్థలాన్ని కాపాడాలని, అలాగే తమ పాస్ బుక్ నుండి గౌడ సంఘానికి గుడి నిర్మాణం కోసం ఇచ్చిన స్థలాన్ని తీసివేయాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో మీ సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కల్లూరి సత్యనారాయణ గౌడ్, పోతగాని సత్యనారాయణ గౌడ్, పోతగాని గోపాల్ గౌడ్, శిగ అంజయ్య గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్,పోతగాని భాస్కర్ గౌడ్, పోతగాని సాయిలు గౌడ్, పోతగాని బాలయ్య గౌడ్,గణగాని నాగరాజు గౌడ్,పోతగాని శ్రీనివాస్ గౌడ్, పోతగాని అమరేందర్ గౌడ్, పోతగాని వెంకటేష్ గౌడ్, ముద్దం నాగరాజుగౌడ్, కల్లూరి అంజయ్య గౌడ్, పోతగాని శంకరయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ దొడ్డ మోహన్ రావు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన తొర్ర విష్ణు

**ఆత్మకూరు,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం జూబ్లీహిల్స్‌లో ప్రముఖ పారిశ్రామిక వేత్త , దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావు దశదిన కర్మలో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు హాజరై డాక్టర్ దొడ్డ మోహన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త , దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మనుషుల్లో దేవుడు మా మోహన్ రావు అని ఆయన జీవితం ఒక సువర్ణ అధ్యాయం అని ఎంతోమందికి రెండు చేతుల సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని దేవాలయాలకు , తను నమ్ముకున్న వారికి లెక్క లేనన్ని దానాలు ధర్మాలు చేసిన అభినవ దాన కర్ణుడు మా డాక్టర్ మోహన్ రావు అని అలాంటి మంచి మనసున్న మారాజు ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి , మహేష్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బుషిపాక వినోద్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్ కుమార్ కు స్థానికుడు బీసీ విద్యార్థి సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఓర్సు మహేష్ ఆదివారం నాడు పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.భవిష్యత్‌లో ఏలాంటి ఇబ్బందులు వస్తే ఆ



కుటుంబానికి అండగా ఉంటానని, వినోద్ కుమార్తె చదువులకు తన వంతు నిరంతరం సహకరిస్తానని మహేష్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, స్థానికులు మందుల మహేష్, జిట్ట సాయికుమార్, దాసరి నరేష్, బుశిపాక సతీష్ , దాసరి నవీన్, దాసరి ఏలేందర్, బుశిపాక సత్తయ్య, బచ్చలకూరి సాగర్, గజ్జెల్లి మల్లికార్జున్, బుషిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పౌర హక్కుల దినోత్సవం

**మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 30న మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ (ఎస్సీ) కాలనీ లో ఎస్సీ షెడ్యూల్ కులాల గ్రామ సభ (పౌర హక్కుల దినోత్సవం) నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.జ్యోతి ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ గ్రామ సభ ఉదయం 11:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.




## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 29/06/2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 51,93,737/-**

**శ్రీ స్వామి వారికి 2060 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,03,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,03,900/- |
| కైంకర్యములు | - | 600/- |
| సుప్రభాతం. | - | 20,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 4,80,300/- |
| వ్రతాలు | - | 80,800/- |
| వాహన పూజలు | - | 22,200/- |
| VIP దర్శనం | - | 11,10,000/- |
| ప్రచారశాఖ | - | 27,000/- |
| పాతగుట్ట | - | 55,120/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 5,39,000/- |
| యాదఋషి నిలయం | - | 2,12,124/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,29,212/- |
| శివాలయం | - | 12,2000/- |
| శాశ్వత పూజలు | - | 30,000/- |
| పుష్కరిణి | - | 1000/- |
| ప్రసాదవిక్రయం | - | 20,66,440/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 1,00,461/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |








## ప్రమాదం పొంచి ఉన్న
# పట్టించుకోరా..?

మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలోని ఎప్పుడో ఏర్పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ప్రజలకు ఎత్తుకు చెయ్యి పెడితే అందేలా ఉందని ఆ కాలనీ చెందిన స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆదివారంనాడు వారు విలేఖరులతో మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ఏదైనా ప్రమాదం జరుగుతానే తప్పా... ట్రాన్స్ ఫార్మర్ ఉన్న చోట అతి దగ్గరికి విద్యుత్ తీగలు ఉన్నప్పటికి పట్టించుకోవటం లేదని అంటున్నారు ఈ ట్రాన్స్ ఫార్మర్ విషయంపై గతంలో ఎన్నో మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకపోయినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ పై విద్యుత్ తీగలను సరిచేయాలని కోరారు.

## మన్ కీ బాత్ వీక్షించిన
# పట్టణ భాజ.పా.నాయకులు

మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
మన్ కీ బాత్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రచారాన్ని బా.జ.పా.పట్టణ నాయకులు 6, 8 బూత్‌లో ఆదివారం నాడు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ భా.జ.పా అధ్యక్షురాలు చాడ మంజుల, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, భా.జ పా జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు



సజ్జనం మనోహర్, అన్నెపు సత్యనారాయణ, మరాఠి విజయలక్ష్మి, అన్నెపు మంజుల, ధనలక్ష్మి, అన్నెపు యాదగిరి, మహేష్, సందీప్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగులో మధర్ డైరీ పాల ఉత్పత్తులదారుల సంఘం చైర్మన్ భగవంత్ ఏకగ్రీవ ఎన్నిక...

మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
మండలంలో పాలడుగు గ్రామంలోని ఆదివారం నాడు మదర్ డైరీ పరిధిలో ఉన్న పాల ఉత్పత్తి దారుల చైర్మన్ గా ఎడ్ల భగవంత్ డైరెక్టర్లుగా ముప్పిడి నర్సింహ్మ,



దుడ్డు రేణుక, మత్స్యగిరి, రవి, శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి స్థానికులు అభినందించి శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు.

## చంద్రబాబును విమర్శించే
# అర్హత ఎమ్మెల్సీ కవితకు లేదు

గట్టుప్పల, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత ఎమ్మెల్సీ కవితకు లేదని టీడీపి మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య అన్నారు.శుక్రవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బనకచర్ల పై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేయకుండా చంద్రబాబు కు గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇస్తూన్నారంటూ పేర్కొనడం ఎమ్మెల్సీ కవితకు సమంజసం కాదన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాను టీడీపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నపుడు




తెలంగాణ ధనిక ప్రాంతంగా ఉండాలని ఎంతో అభివృద్ధి చేశారన్నారు.కవిత బిఆర్ఎస్ పార్టి కుంటుంబం లో గందరగోళం సృష్టించి తెలంగాణ ప్రజలను అయోమయనికి గురి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, ఉపాధ్యక్షులు పెట్టుగాళ్ల అంజయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లా శ్రీకాంత్, ఖమ్మం నర్సింహ, దుబ్బాక యాదయ్య బొల్లా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ చేయూత

మోత్కూరు, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి తోడ్పాటు అందించారు. కాలనీకి చెందిన బుషిపాక వినోద్ , పారిశుద్ధ్య కార్మికుడు కందుకూరి మల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,ఆయా కుటుంబాలకు మన మోత్కూర్ స్వచ్ఛంధ సేవ సంస్థ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో బుషిపాక వినోద్‌కి రూ.12 వేలు,మల్లయ్య కు రూ.5 వేల చెక్కును వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఆదివారం నాడు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ సోషల్ మీడియా"లో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించడంలో మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.గ్రూప్ సభ్యుడు బద్ధం నాగార్జున రెడ్డి వినోద్, కందుకూరి మల్లయ్య కుటుంబ సభ్యులకు చెరో 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు ధబ్బేటి సోంబాబు,




కారుపోతుల వెంకన్న,మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నర్సింహ్మా, ,గ్రూప్ సభ్యులు మొరిగాల శ్రీను,అవిశెట్టి స్వామి,గడ్డం లక్ష్మయ్య, దాసరి తిరుమలేష్, బోడ బాబురావు,ఎం డి షాకీర్, బండారు ప్రశాంత్ రెడ్డి,గడ్డం సోమనర్సయ్య ,జిట్ట సాయికుమార్, నవీన్, దాసరి, ఎలెందర్, ఓర్సు మహేష్, మందుల మల్లేష్, సత్తయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం సాధించేవరకు పోరాటం..

**- రెబ్బసు రాములు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు**

రామన్నపేట, జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
రామన్నపేట నియోజకవర్గం గత 2008లో డిలిమిటేషన్ కమిటీ రద్దు చేయడం జరిగినది, కేంద్ర ప్రభుత్వం డెలిమిటేషన్ కమిటీ 2026లో తిరిగి నియోజవర్గాల పునర్విభజన జరుగుతున్న సందర్భంగా మన రామన్నపేట నియోజవర్గం ప్రకటించే వరకు మనం అందరి సహకారంతో మనం అందరం కలిసి ముందుకు సాగుదామని రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం ఎల్లుండి జూలై ఒకటి మంగళవారం రోజు రామన్నపేట పట్టణంలో మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ ఉప్పలమ్మ గుడిలో జరిగే సమావేశానికి వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వృత్తి సంఘాల నాయకులు మండలంలోని మహిళా



సంఘాల నాయకురాల్లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కవులు, కళాకారులు, మేధావులు,విద్యావంతులు, రిటైర్డ్ ఆఫీసర్లు అందరం సమావేశంలో పాల్గొని చర్చించి ముందుకు పోవడానికి ఎజెండా రూపొందిద్దామని మలి దశ తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటనలో కోరారు.

# రేఖ బుగ్గయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట,జూన్ 29 (వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండలం జనం పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య తండ్రి రేఖ బుగ్గయ్య అనారోగ్యంతో మరణించారు.

ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జనం పల్లి గ్రామంలో వారి నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు జెట్టి సైదులు, నడిగోటి కృష్ణ ,వంగాల యాదయ్య ,నక్క నరేందర్, సింగం మల్లేశం, నల్ల సైదులు, మేడబోయిన మహేష్, పోషబోయిన ఆనందు, నక్క మల్లయ్య, రేముడాల వెంకన్న, బైరు శ్రీను, గట్టు రాములు, కోనేటి యాదయ్య, కోసని నరసింహ, పోష బోయిన ఎర్రయ్య ,ఎర్రబోయిన సత్తయ్య, పోషబోయిన మల్లయ్య, గట్టు ముత్తయ్య, ఎర్రబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిగూడ బస్తీ వాసులతో సమీక్ష సమావేశం నిర్వహించిన
# కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

సోమాజిగూడ, జూన్ 29 (వార్త వేదిక సూర్య):
ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎల్లారెడ్డిగూడ బస్తీ వాసులతో సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడున్నర సంవత్సరం అధికారంలో ఉంటుంది కాబట్టి జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలు అందుకోవాలని దానికి నా వొంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు విజయ్ యాదవ్, హరికృష్ణ, ఎన్.గణేష్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# వాంబే కాలనీకే సింధూర్ కాలనీగా నూతన పేరు

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బోర్డు ఆవిష్కరణ**

మైలర్‌దేవ్‌పల్లి 29 జూన్ (వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్, లక్ష్మీగూడ వాంబే కాలనీలో నూతనంగా అభివృద్ధి చెందిన ప్రాంతానికి "సింధూర్ కాలనీ"గా పేరుపెట్టి బోర్డును ఆవిష్కరించారు. స్థానిక ప్రజల కోరిక మేరకు, ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్




రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. తమ



సమస్యలకు పరిష్కారం చూపిన కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించారు.

"ఆపరేషన్ సింధూర్" విజయాన్ని పురస్కరించుకొని, దేశ భద్రత, ఐక్యతకు గుర్తుగా తమ కాలనీకే 'సింధూర్ కాలనీ' అనే పేరును నిర్ణయించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. దేశ సేవలో త్రివిధ దళాల పోరాటాన్ని స్మరిస్తూ, వారి త్యాగాలకు నివాళులర్పించడమై ఈ పేరును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడికే జనార్ధన్, సుబ్బారెడ్డి, మనీష్, తివారి, మధుసూదన్ రెడ్డి, ఉజ్వల్, అడికే శివ, సంతోష్, శ్రీధర్ రెడ్డి, ఓం ప్రకాష్, సంపత్, రత్నాకర్, శంకర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఎల్ బి నగర్, జూన్ 29(వార్త వేదిక సూర్య):** ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పల్లె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్బి నగర్ వార్డ్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ పాల్గొన్నారు. అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ టీం దేశవ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం జెండాను ఎగుర వేయడం జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ గాంధీ భవన్ ఇంచార్జ్ బండి సురేందర్, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రమాకాంత్ రావు, జి.స్వామి ముదిరాజ్, యూసుఫ్, వై వెంకటేష్ గుప్త, యాదయ్య చారీ, ఎండీ ఫహీం అయూబ్, ఆవుల మల్లేష్, పి.రాజు, ఎండీ అక్రమ్ భాయ్, ఎ.ఆనంద్ అన్ని డివిజన్ల అధ్యక్షులు, పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.



# 14 ఏళ్ల సేవలకుగాను కోట శ్యాంకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సత్కారం

మైలర్‌దేవ్‌పల్లి, 29 జూన్ (వార్త వేదిక సూర్య):
మార్కండేయ నగర్ శ్రీ సత్యసాయి పొదుపు సంఘం 25వ సర్వ సభ్య సమావేశం ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి ప్రజా భవన్‌లో వైభవంగా జరిగింది. ఈ సమావేశంలో 14 సంవత్సరాలుగా ప్రధాన కార్యదర్శిగా విశేష సేవలందించిన కోట శ్యాం గారిని ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా శాలువాతో, శీల్డ్‌తో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఈ సంఘం స్థానికంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కోట శ్యాం మాట్లాడుతూ...సంఘం ప్రారంభించిన నాటి నుండి సభ్యుల మద్దతుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఇది వ్యక్తిగత విజయంలా కాక, మానవ సేద్యం వైపు అందరూ కలిసి చేసిన కృషికి గుర్తింపుగా భావిస్తున్నా అని తెలిపారు .

# పిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన డా.గిరిజా షెట్కర్

**సన్మానించిన కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు అవుసుల భవాని**

పెద్ద శంకరంపేట్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):
పిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులు అయిన డాక్టర్ గిరిజ షట్కర్‌ను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని కలిసి శాలువాతో సన్మానించారు

అనంతరం గిరిజ షట్కర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.






## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారి కార్యక్రమాలు

**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):**



దేవరకొండ నియోజకవర్గం లోని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ యొక్క కార్యక్రమాలు సోమవారం నాడు ఉదయం 10.30గంటలకు దేవరకొండ మండలం గన్యానాయక్ తండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గంటలకు చందంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో మండల విద్యాధికారి, కరంటోతు చందర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం2.30గంటలకు దేవరకొండ పట్టణంలోని విష్ణు కాన్ఫరెన్స్ హాల్ లో ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.ఎం.కరుణాసాగర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొంటారని దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాం నర్సింహ రెడ్డి భౌతిక కాయానికి నివాలులర్పించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల రూరల్, జూన్ 29(వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం వానిపాకల గ్రామానికీ చెందిన మదర్ డైరీ డైరెక్టర్ కర్నాటి ఉప్పల్ రెడ్డి సోదరుడు రాం నర్సింహరెడ్డి గుండెపోటుతో మరణించిగా వారి పార్థివ దేహానికి



పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం : డివైఎఫ్ఐ

**నల్లగొండ,జూన్ 29(వార్త వేదిక సూర్య):** డి వై ఎఫ్ ఐ చిట్యాల మండల కమిటీ సమావేశం స్థానిక మేకల లింగయ్య భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ హాజరై మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్కు బానిసలుగా అవుతున్నారు, 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు యువకులు వీటికి బానిసలుగా మారి, బంగారం లాంటి




భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక, ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక, కుటుంబాలు గడవక వారి జీవితాలను దిన దిన గండం గా గడుపుతూ, ఇలాంటి డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతునారన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు.

యువత పరిస్థితి మాత్రం రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది. వాటి నివారణకు ప్రభుత్వం క్రీడాలను ప్రోత్సాహం అందించాలి. ఈ సమావేశానికి పంది నరేష్ అధ్యక్షతవహించారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్, మండల సహాయక కార్యదర్శి కునూరు గణేష్, నాయకులు అవిశెట్టి మహేష్, భరత్, మనోజ్, వివేక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతి విద్యాసాగర్ పుట్టినరోజు వేడుకలు

**నల్లగొండ,జూన్ 29(వార్త వేదిక సూర్య):**
కేతపల్లి మండల కేంద్రంలో నేతి విద్యాసాగర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట నరసయ్య యాదవ్, బీరం



జాన్ రెడ్డి, మట్టి సాల్మన్, పరశయ్య, అబ్బయ్య, వెంకట్ గౌడ్, సురేష్ గౌడ్, మంగమ్మ, మహేందర్ రెడ్డి, వీరాచారి, ముత్తయ్య, ఆంధ్రయ్య, జోగి రెడ్డి ఇతర కాంగ్రెస్, యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.






# కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

## కనీస వేతనం 26,000 నిర్ణయించాలి : జూలై 9 సార్వత్రిక సమ్మె

**నల్లగొండ,జూన్ 29(వార్త వేదిక సూర్య):**
కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, ఉద్యోగ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని,తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ.. నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఎంప్లాయిస్ రెండవ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు అర్బన్ హెల్త్ సెంటర్ హెచ్ఆర్సి ఏఎన్ఎంలు తో పాటు 104 108 102 ఆరోగ్య మిత్ర టీ సాక్స్ హాస్పిటల్స్ వర్కర్స్ టీ హబ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఆయుష్ కాంట్రాక్టు ఉద్యోగులు హాస్పిటల్ శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్ పేషంట్ కేర్ తదితర కాంట్రాక్టర్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు నూతన పిఆర్సి వెంటనే ఏర్పాటు చేయాలని అందులో కనీస వేతనం చివరి గ్రేడ్ 26000 నిర్ణయించి కేటగిరీల వారిగా వేతనాల పెంచాలని డిమాండ్ చేశారు నర్సింగ్ క్యాడర్ కు ప్రమోషన్స్ కల్పించాలని సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని క్యాడర్లకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, వైద్య విధాన పరిషత్ అటానమస్ హెూదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి ఫస్యుద్దీన్ యాదానాయక్ లు మాట్లాడుతూ..వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించిన చరిత్ర మా సంఘాన్నిదని అన్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాల గురించి నివసిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు కడారి బలరాం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టౌన్ కన్వీనర్ ఆవుట రవీందర్, లకపాక రాజు, పి ప్రమీల ,భూలక్ష్మి, పులికంటి భాస్కర్, గిరి యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, అధ్యక్షులు పులికంటి భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు పి ప్రమీల, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు భూలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి పద్మ, కోశాధికారి గోవిందరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ సరిత, నాగరాజు, ప్రవీణ్,సహాయ కార్యదర్శిలు, లింగస్వామి, సుజాత, సురేష్,కమిటీ సభ్యులు,రాధా కుమారి, నాగేందర్,అనిత, పద్మ, నాగమణి,స్వామి, అనిత, పద్మ, రేణుక తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకై ఎర్రజండా పోరాటం

### పేదరికం ఉన్నంత కాలం ప్రజలకు అండగా సిపిఐ.
### సిపిఐ డిండి మండల మహాసభలో ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం







**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం డిండి మండల కేంద్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా నిలబడి పోరాడుతున్న సిపిఐ రాబోయే రోజుల్లో ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకై ఎర్రజండా పట్టుకొని పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం డిండి మండల 15వ,మహాసభ డిండి మండల కేంద్రంలోని ఈజె గార్డెన్ లో జరిగింది.అంతకుముందు పట్టణంలో ని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఎగరవేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ

ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించినపార్టీ సిపిఐ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిత్యా వసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విదంగా మళ్ళీ సిలిండర్ ధర పెంచడం అన్యాయమని అన్నారు.పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు, ఎరువులు విత్తనాలు సబ్సిడి మీద ఇవ్వాలని అన్నారు.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గ ప్రధాన సమస్య అయిన పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి నియోజకవర్గాన్ని సాగునీరు అందించాలని కోరారు.నకిలీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పొత్తును మిత్ర ధర్మంగా ప్రభుత్వ పథకాల్లో సిపిఐ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో సైతం పొత్తులో భాగంగా అవగాహన మేరకు ప్రతినిద్యం ఉన్న గ్రామాల్లో పొత్తులో భాగంగా పోటీ చేయాలని శ్రేణులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి, బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ,నూనె వెంకటేశ్వర్లు,కేశవులు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, లచ్చయ్య, మహిళా సమాఖ్య డివిజన్ ప్రధాన కార్యదర్శి బొల్లె మంజుల, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఏనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్,శాఖ కార్యదర్శులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా రంగం పటిష్ట పరచడంలో టియస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ముందుండాలి

### - రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి

**నల్లగొండ,జూన్ 29(వార్త వేదిక సూర్య):**
టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా రంగం పటిష్ట పరచడంలో టియస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ముందు ఉండాలని, టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పనిచేసే ఆయా ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహణకు అదనపు సమయం కేటాయించాలని కోరారు.

ఈ విద్య సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు సకాలంలో అందించినందుకు, ఈసారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు అందించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల అవసరం మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అలా కాకుండా జిల్లా కేంద్రానికి, హైవే లకు దగ్గర్లో గల ప్రాంతాలకు






ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం డిప్యుటేషన్లు చేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తీరు మారకపోతే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని హెచ్చరించారు. పిఆర్సి గడువు తీరినందున పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి మాట్లాడుతూ.. జూలై చివరి నాటికి సంఘ సభ్యత్వం పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, బి. అరుణ కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నరసింహ, యాట మధుసూదన్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, చిన వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, ఆడిట్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నర్సింహ్మా మూర్తి, భాను ప్రకాష్, గిరి యాదగిరి, యరనాగుల సైదులు, శ్రీలత మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలకు పిలుపు

### గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్

**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):**



తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపా రంగా మార్చి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యా హక్కు చట్టం (RTE–2009)కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా, విద్యార్థులపై మానసిక ఒత్తిడిని కలిగించే విధంగా స్వచ్ఛందంగా సిలబస్ తయారు చేసుకుంటూ, విద్యను వ్యాపార వేదికగా మలుస్తున్నాయి.

ప్రస్తుతం అనేక పాఠశాలలు సొంత పబ్లికేషన్ పుస్తకాలను బలవంతంగా అమ్ముతూ, వేల రూపాయలు వసూలు చేస్తున్నాయి

ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను ఖాతరచడం లేదు

కనీస విద్యార్హతలు లేని టీచర్లతో బోధన నిర్వహిస్తున్నారు

శౌచాలయాలు, మౌలిక వసతులు లేకుండా పిల్లల భద్రతను పట్టించుకోవడంలేదు

ప్రభుత్వ అనుమతి లేకుండానే తరగతులు నడుపుతున్నారు

ఇది పూర్తిగా విద్యా హక్కు చట్టానికి, విద్యార్థుల హక్కులకు వ్యతిరేకం.

ఈ అంశంపై జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం (NCPCR) కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఏప్రిల్ 15న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసి, అన్ని పాఠశాలలు తప్పనిసరిగా NCERT/SCERT రూపొందించిన పాఠ్యపుస్తకాలను మాత్రమే పాటించాలని స్పష్టం చేసింది. ఎవరైనా తమ సొంత కోర్సులు అమలు చేస్తే, వారికి జువెనైల్ జస్టిస్ చట్టం కింద చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ సందర్భంగా కేతావత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు విద్య అనేది వ్యాపార దండగ కాదు. కార్పొరేట్ పాఠశాలలు పిల్లల భవిష్యత్తును లాభదండగగా మలుస్తూ, చట్టాలను ఉల్లంఘిస్తున్నాయి. ఇది అప్రజాస్వామికం. విద్యా శాఖ తక్షణ స్పందన ఇవ్వాలి." అదే విదంగా మా యొక్క ముఖ్య డిమాండ్లు

1. డి ఈ ఓ మరియు ఆర్ జె డి.లాంటి సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరపాలి
2. NCERT/SCERT పాఠ్యపథకాలను తప్పనిసరిగా అమలు చేయించాలని జిల్లా స్థాయి ఉత్తర్వులు ఇవ్వాలి
3. విద్యా శాఖ అన్ని జిల్లాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి
4. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి
5. విద్యార్థుల హక్కులను ప్రాథమికంగా పరిరక్షించేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు నియమించాలి

ఈ సమస్యపై చర్యలు తీసుకోకపోతే, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా చైతన్యం తీసుకురావడమే మా లక్ష్యం అని వారు అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## చెర్క వెంకటయ్యను పరామర్శించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ

**చౌటుప్పల్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** బిసి సంక్షేమ మహిళ సంఘం సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షురాలు చేర్క సతమ్మ గారి భర్త చేర్క వెంకట్టయ్య మోటార్ సైకిల్ పై నుండి క్రింద పడి



మోకాళ్ళు ఫ్యాక్షర్ కావడంతో నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న గణం నర్సింహ్మా కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈ రోజు కామినేని హాస్పిటల్ కు వెళ్లి చెర్క వెంకట్టయ్య ను పరామర్శించారు. జరుగుతున్న చికిత్స గురించి హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకుని తర్వాగా కోలుకునే విదంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఇలాంటి సమయంలో దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** శంకరం పేట మండలం మూసాపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రామావత్ రాజు నానమ్మ ముసాపెట్ మాజీ ఎంపీటీసీ బాలి బాయి మరణించిన విషయం తెలుసుకొని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించరు



వారితో పాటు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారగౌడ్ ,మాజీ సర్పంచ్ సంగమేశ్ సెట్, పెరుమాళ్ గౌడ్,అంజి రెడ్డి మాజీ సర్పంచ్, రాములు నాయక్,గోవింద్ రావు,కుమార్ మాజీ సర్పంచ్, సంగయ్య మాజీ ఉప సర్పంచ్, హరిప్రసాద్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్లూరు నారాయణ,మాల నారాయణ, గోపాల్, మస్కూరి సాయిలు, గులగారి సాయిలు, వి.సాయిలు, నాందేడ్ రవి కే.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి**

**మీ ఉడుత ఊపులకు,అక్రమ అరెస్ట్‌లకు, మీ తాటాకు చప్పుళ్లకు అస్సలే బయపడేదే లేదు**

**బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.మీ ఉడుత ఊపులకు,అక్రమ అరెస్ట్ లకు, మీ తాటాకు చప్పుళ్లకు అస్సలే బయపడేదే లేదు అని ఆయన అన్నారు.మహా టీవీ చిన్న గ్లాస్ పగులుతేనే బాధడుతున్నారు
తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేటీఆర్‌పై అసత్య ప్రచారం చేసిన మహా టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఇక్కడ రేవంత్ రెడ్డి,అక్కడ చంద్రబాబు నాయుడు హైరానా చేస్తున్నారు అని ఆయన తెలిపారు.మహా టీవీ యాజమాన్యం కేటీఆర్ గారి పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేసింది అని ఆయన తెలిపారు.కేటీఆర్ గారితో పాటు వారి కుటుంబసభ్యుల పరువు తీసే విధంగా ప్రసారాలు చేశారు అని ఆయన అన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ సంక్షేమ పాలన దేశానికి ఆదర్శం చింతకుంట్ల రాకేష్

**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ పేర్కొన్నారు.

పేదల సంక్షేమం, రైతు భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకి నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప కృషి చేస్తోందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్న సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిన స్పష్టమైన దిశ, సంకల్పం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి ప్రజా ప్రయోజన నిర్ణయాలు ఇతర రాష్ట్రాల్లో కూడా అమలవ్వాలన్నదే మా ఆకాంక్ష, అని రాకేష్ తెలిపారు.



యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణ గిరి దేవాలయంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజల దృశ్యాలు



## భగవంతుని పట్ల ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలి

**ఘనంగా శ్రీ సరళ మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు**

**వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు**

**చౌటుప్పల్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** భగవంతుని పట్ల ప్రజలు భక్తి భావం కలిగి ఉండాలని, దేవాలయాన్ని సందర్శిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

చౌటుప్పల్ మండలం అల్లాపూర్ శివారులోని రాచకొండ గుట్టలలో వెలసిన సరళ మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి - లక్ష్మీ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయానికి చేరుకున్న రాజగోపాల్ రెడ్డి దంపతులకు దేవాలయం అర్చక స్వాములు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి తెలంగాణ ప్రజలంతా పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించేలా సరళ మైసమ్మ తల్లి ఆశీర్వదించాలని వేడుకున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు అర్ధ వెంకట్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, నాయకులు ఉప్పు భద్రయ్య, కొలను శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, చెన్నగోని అంజయ్య, వీరమల్ల వెంకటేశం, మొగుదాల రమేష్ గౌడ్, బక్క శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస యాదవ్**



**చౌటుప్పల్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** నేడు ఇందిరా పార్క్ ధర్నాచౌక్ దగ్గర జరిగే యాదవుల "ఆత్మగౌరవ సభ"ను జయప్రదం చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు.

ఆదివారం తమ పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియ జేస్తూ.. దేశంలో, రాష్ట్రంలో బీసీల్లోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి, నామినేట్ పోస్టులు కేటాయించక పోవడం తీవ్ర అవమానకరమని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో త్యాగం చేసిన యాదవులకు న్యాయమైన వాటా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే యాద వులు మౌనంగా ఉండటం బానిసలతో సమానమని అన్నారు.

మన న్యాయమైన వాటా కోసం జూన్ 30న ఇందిరాపార్క్ దగ్గర జరిగే "యాదవుల ఆత్మగౌరవ సభ"ను పార్టీలు, సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**చౌటుప్పల్ రూరల్, జూన్ 29 (వార్త వేదిక సూర్య):** మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989 90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇండస్ట్రియల్ పార్కు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 40 మంది విద్యార్థులు హాజరై తమ యొక్క బాల్య స్మృతులు నెమరు వేసుకున్నారు. సూరపల్లి శ్రీనివాస్ వర్క్ షాప్ లో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు రామచంద్రారెడ్డి, కన్వర్ట్ జంగారెడ్డి, తిరుమలగిరి శ్రీకాంత్, జక్కజంగా రెడ్డి, పద్మ, మంజుల, దామోదర్, శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, విజయ్ కుమార్, వీరేశం, పర్వీన్ సుల్తానా, రసూల్, వెంకటమ్మ, సత్యనారాయణ, నర్సిరెడ్డి, మధుసూదన్, సర్వేశ్వర్, రాజు, నర్సిరెడ్డి, యాదయ్య, కొలను మధుసూదన్, బీబ్, పరమేశ్వర్, మాలమణి, కవిత, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

- **నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ, పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం**
- **ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరువు**
- **బిఆర్ఎస్వి దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్**



**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):** విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయి. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆయా ఆయా పాఠశాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## చింతపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ నసర్లపల్లి గ్రామం నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ, జూన్ 29(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలో నర్సర్లపల్లి గ్రామంలో ఆదివారము నాడు ఎమ్మార్పీఎస్ గ్రామ సదస్సు గౌ.శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు జులై 7న జరుగు 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంలో భాగంగా చింతపల్లి మండలంలోని నసర్లపల్లి గ్రామంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది
ఈ సమావేశాన్ని నల్ల విష్ణు మాదిగ ఏర్పాటు చేశారు .
ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య మాదిగ అధ్యక్షత వహించారు.
కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్, విచ్చేసి మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం సాధించిన విజయాలు ఇకపై జరగబోయే ప్రయాణం ప్రస్తుతం చేపట్టవలసిన జులై 7న జెండావిష్కరణ కార్యక్రమంలో అంశాల



గురించి ప్రజలతో మాట్లాడడం జరిగింది.
1) ఎమ్మార్పీఎస్ నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా నల్ల సురేందర్ మాదిగ
ఉపాధ్యక్షులు. నల్ల మధు మాదిగ పల్లె మొగులాన్ మాదిగ
ప్రధాన కార్యదర్శులు నల్ల సైదులు మాదిగ నల్ల విష్ణు మాదిగ
కార్యదర్శి ఎలిమినేటి సైదులు మాదిగ, నల్ల వెంకటయ్య మాదిగ
కార్యవర్గ సభ్యులు నక్క శివ మాదిగ
కోశాధికారి నల్ల రమేష్ మాదిగ
గౌరవ అధ్యక్షులు పల్లె కృష్ణ మాదిగ
సహాయ కార్యదర్శి నల్ల గణేష్ మాదిగ సంస్కృత కార్యదర్శి నక్క నరేందర్ మాదిగ
సోషల్ మీడియా గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల,గిరి మాదిగ
ఈ కార్యక్రమంలో నక్క సిరిన్ , నల్ల వెంకటరమణ, పల్లె అనిల్, నల్ల శంకర్, నల్ల సాయిబాబా, ఎలిమినేట్ చింటూ, పాగాల శివ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 'హరి హర వీరమల్లు' ట్రైలర్

సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రకటన వచ్చేసింది. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాలలో ఒకటైన 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను జూలై 3వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన చారిత్రక యోధుడు 'వీరమల్లు' పాత్రలో కనువిందు చేయనున్నారు. మొఘల్ శక్తిని ధిక్కరించిన ఓ ధైర్యవంతుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. క్రిష్ జాగర్లమూడి నుంచి 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలు అందుకున్న దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ.. వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి కూడా తన సహకారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా పని చేస్తూ.. ప్రతి ఫ్రేమ్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది చిత్ర బృందం.ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నాలుగు గీతాలకు విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి. బాబీ డియోల్, నిధి అగర్వాల్ తో పాటు ఎందరో ప్రముఖ నటీనటులు 'హరి హర వీరమల్లు'లో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి నభూతో నభవిష్యతి అన్నచందాన అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది.

# 'కన్నప్ప'కి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు- డా. ఎం. మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. శుక్రవారం నాడు రిలీజ్ అయిన ఈ చిత్రానికి మంచి స్పందన లభించింది. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది.

ఈ మేరకు శనివారం నాడు చిత్రయూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూలి .. 'ఆ భగవంతుడు ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రానికి ఇంత గొప్ప విజయం దక్కింది. మా టైంలో ఓ సినిమాకు ఇన్ని సభలు పెట్టేవాళ్లం కాదు. నటుడిగా 50 ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా అభిమానులు నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. 'కన్నప్ప' సక్సెస్ తరువాత వాళ్లంతా ఫోన్లు చేసి అభినందనలు తెలియజేస్తున్నారు. వారి ప్రేమకు నేను తిరిగి ఏం ఇవ్వగలను. ఈ చిత్రం కోసం అందరూ ప్రాణం



పెట్టి పని చేశారు. అందరికీ హృదయ పూర్వక అభినందనలు. ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈ సినిమాను తీశామనిపిస్తుంది. అందరి ప్రోత్సాహం ఉండబట్టే ఇక్కడి వరకు రాగలిగాం. వినయ్ లేకపోతే.. కన్నప్ప చిత్రం ఉండేది కాదు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు' అని అన్నారు.




# 'దిల్ రాజు డ్రీమ్స్' లాంటి ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేసిన దిల్ రాజు గారికి అభినందనలు-విజయ్ దేవరకొండ

కొత్త దర్శకులు, కొత్త నిర్మాతలు, ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కి ఇండస్ట్రీలోకి రావాలని ఉంటుంది. వాళ్లకి సరైన గైడెన్స్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తే బాగుంటుందని వచ్చిన ఆలోచనే ఈ దిల్ రాజు డ్రీమ్స్. ఇండస్ట్రీలోకి రావాలనుకునే వారికి సరైన వేదిక అవుతుందనే ఆలోచనతో దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ ని లాంచ్ చేస్తున్నాం' అన్నారు నిర్మాత దిల్ రాజు. దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరై వెబ్ సైట్ ని లాంచ్ చేశారు.

దిల్ రాజు డ్రీమ్స్ లాంచింగ్ ఈవెంట్ లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. 13 ఏళ్ల క్రితం పొద్దున లేచిన వెంటనే idlebrain డాట్ కామ్ అనే బ్సైట్ ని ఓపెన్ చేసే వాడిని. ఎక్కడైనా కాస్టింగ్ కాల్స్ ఉన్నాయా అని చెక్ చేసుకునే వాడిని. ఆ రోజుల్లో ఇంత ఇంటర్నెట్, సోషల్ మీడియా లేదు. శేఖర్ కమ్ముల లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమా కాస్టింగ్ కాల్ అందులో చూడడం నాకు ఇంకా గుర్తుంది. దానికి అప్లై చేశాను. దాదాపు 6 నెలలు టెన్షన్ పడ్డాను. ఆ టెన్షన్ కూడా ఒక తృప్తిని ఇచ్చేది. ఒక ప్రయత్నం చేస్తున్నాం. ఒక ఆపర్చునిటీ ఉందనే ఆనందం ఉండేది. 16 వేల అప్లికేషన్స్ ఆ సినిమాకి వచ్చాయి. 11 మందిని సెలెక్ట్ చేశారు. అందులో నేను ఉన్నాను. ఆ సినిమా నా జీవితంలో పెద్ద రోల్ ని ప్లే చేసింది. ఒక అవకాశం ఎంత గొప్పదో నాకు తెలుసు. దిల్ రాజు డ్రీమ్స్ ని దిల్ రాజు గారికి ఎందుకు లాంచ్ చేయాలని అనిపించిందో నాకు తెలియదు కానీ ఇది లక్షలాది మందికి ఒక హోప్ ని ఇచ్చింది. ఆపర్చునిటీ గురించి చూస్తున్న ప్రతి ఒక్కరికి నా బెస్ట్ విషెస్. అప్లై చేసిన ప్రతి ఒక్కరికి బెస్ట్ ఆఫ్ లక్. ఇందులో ఒక్కరి కల నెరవేరినా ఈ వెబ్సైట్ లాంచ్ చేయడానికి న్యాయం జరిగినట్టే. దిల్ రాజు 14 మంది డైరెక్టర్స్ ని లాంచ్ చేశారు. ఈ వేదిక ద్వారా నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్స్, ప్రొడ్యూసర్స్ ని లాంచ్ చేయబోతున్నారు. ఐదేళ్ల తర్వాత మీలో కూడా ఎవరో ఒకరు ఇలా స్టేజ్ మీద నిలబడి దిల్ రాజు డ్రీమ్స్ రా తమ డ్రీమ్ ని నెరవేర్చుకున్నామని చెప్తే చాలా ఆనంద పడతాను. ఇంత అద్భుతమైన ప్లాట్ ఫామ్ క్రియేట్ చేసిన దిల్ రాజుకి అభినందనలు.అందరికీ థాంక్యు అన్నారు.

# రాజమండ్రిలో 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజా షూటింగ్ షెడ్యూల్ ఈరోజు రాజమండ్రిలో ప్రారంభమైంది. రామ్ పోతినే, కన్నడ స్టార్ ఉపేంద్రలపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ ఆసక్తికరమైన కథాంశంలో రామ్ డై హార్డ్ అభిమాని పాత్రను పోషిస్తుండగా, ఉపేంద్ర సూపర్ స్టార్ గా పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టైటిల్ గ్లింప్స్ కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది.

లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చ్దేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ట్యాలెంటెడ్ స్టార్ కాస్ట్, అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఒక అద్భుతమైన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది.



# చోప్రా నెక్స్ట్ ప్లాన్

సిటాడెల్ సిరీస్ డిజాస్టర్ అయిన తర్వాత ప్రియాంక చోప్రా చూపులు పూర్తిగా భారతీయ సినిమా వైపు ప్రసరించిన సంగతి తెలిసిందే. క్వాంటికోతో హాలీవుడ్ లో అడుగు పెట్టి ఘనంగా భారీ ప్రాజెక్టులతో బిజీ అయిపోయిన ప్రియాంక చోప్రా ఉన్నట్టుండి భారతీయ సినిమా వైపు చూడటం, నేరుగా పాన్ ఇండియాలో దూసుకెళుతున్న టాలీవుడ్ లో అడుగుపెడుతుండడం సర్వత్రా చర్చనీయాంశమైంది. పీసీ ప్రస్తుతం రాజమౌళి- మహేష్ కాంబినేషన్ లోని భారీ పాన్ ఇండియన్ సినిమా ఎస్.ఎస్.ఎం.బి 29లో నటిస్తూ బిజీగా ఉంది. ఈ సమయంలోనే హాలీవుడ్ లో నటించిన పెండింగ్ సినిమా -హెడ్స్ ఆఫ్ స్టేట్- విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమాలో ఇద్రిస్ ఎల్బా ,జాన్ సెనా వంటి అద్భుతమైన తారాగణం నటించినా అందరి దృష్టి ప్రియాంక చోప్రా వైపే ఉంది. ఈ భామ సినిమా ప్రచార కార్యక్రమాలలోను ప్రధాన ఆకర్షణగా మారింది. అయితే భారతదేశంలో ఈ సినిమాకి ఆశించిన ప్రచారం లేకపోవడంతో, అంతగా హైప్ క్రియేట్ చేయడంలో విఫలమైంది. అలాగే ప్రమోషనల్ మెటీరియల్ కి కూడా ఇక్కడ ఆశించిన గుర్తింపు దక్కలేదు. దీంతో జూలైలో రిలీజ్ ముంగిట ఈ సినిమా ఎలాంటి అంచనాలు హైప్ లేకుండానే వస్తోంది. నిజానికి సిటాడెల్ డిజాస్టరయ్యాక, అన్ని హోప్స్ ఈ సినిమాపైనే పెట్టుకుంది పీసీ. కానీ ఇది ఆశించిన ఫలితాన్ని ఇస్తుందా లేదా? అన్న సందేహాలు ఇప్పుడు అలుముకున్నాయి. ఒకవేళ హెడ్స్ ఆఫ్ స్టేట్ ఫలితం తారుమారు అయితే ప్రియాంక చోప్రా తదుపరి ప్రణాళికలు ఎలా ఉంటాయి? అంటే కచ్చితంగా పీసీ మరో తెలుగు సినిమా లేదా తమిళ సినిమాలో నటించేందుకు ఆస్కారం ఉంది. సౌత్ లోని పాన్ ఇండియన్ డైరెక్టర్లకు ప్రియాంక చోప్రా టచ్ లోకి వెళ్లే అవకాశం ఉంది. దీనికి కారణం ఇటీవల బాలీవుడ్ సినిమాలో నటించేందుకు ఆసక్తిని కనబరచకపోవడమే. హిందీ చిత్రసీమలో కొందరు తనపై కుట్ర చేసారని ఆరోపించిన ప్రియాంక చోప్రా, తన ఎగ్జిస్టెన్సీ కోసం సౌత్ సినిమాని ఆశ్రయించడమే ఉత్తమ మార్గమని భావిస్తున్నట్టు అర్థం చేసుకోవాలి. హాలీవుడ్ వర్కవుట్ కాకపోయినా, టాలీవుడ్ లో పనవుతుంది. ఇక్కడ పారితోషికం పరంగా కొంత పట్టు విడుపు ఉంటే తనను మరిన్ని అవకాశాలు వరించేందుకు అవకాశం ఉంది.



# జూలై 17న 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూలై 17న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. హీరో నరేష్ అగస్త్యతో పాటు ప్రధాన నటులంతా కనిపించిన రిలీజ్ డేట్ అనౌన్మెంట్ పోస్టర్ చాలా ప్లజెంట్‌గా వుంది. జస్టిన్ ప్రభాకరన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అంది స్తున్నారు. మోహనకృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిసు న్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్‌కాగా మార్తాండ్ కెవెంకటేష్ ఎడిటర్.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**